## 'కమ్మ'గా ఎన్నుకున్నారు



3


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 07 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# మా హక్కులు కాపాడండి...

- గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం వినతి
- పూర్వ వీఆర్వోలకు మళ్లీ పరీక్షలు వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి
- రెవెన్యూలో అత్యంత పట్టు కలిగిఉన్నామని సూచన



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రెండు దశాబ్దాలకు పైగా ఉద్యోగం చేస్తున్న వీఆర్వోలకు మరల పరీక్షలు ఏమిటి ? యావత్తు ఉద్యోగుల చరిత్రలో లేనటువంటి చర్య ఇది.. 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఒక్క ప్రమోషన్ కూడా పొందలేకపోయాం అనే బాధ వెంటాడుతూనే ఉందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ వీఆర్వోలను రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకునే కీలకమైన అంశంలో పరీక్ష విధానంతో తీసుకోవాలని ప్రభుత్వం సూచనలు చేయడం ముమ్మాటికి పూర్వ విఆర్వోలను అవమానించడమే నని వారన్నారు. ఈ మేరకు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ గురువారం హైదరాబాద్ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వానికి తమ ఆవేదన, మానసిక ఆందోళన గురించి తెలియజేప్పేందుకు, భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించేందుకు సమావేశం అయ్యామని గరికె ఉపేంద్రరావు, లక్ష్మీనరసింహులు తెలియ జేశారు. ప్రధానంగా వారు మాట్లాడుతూ.... జీఓఎంఎస్ నెంబరు.. 39,903,231,1866,25(పీఆర్ సీ) లక్షలాది మందితో పోటీపడి ప్రభుత్వ నిబంధనలకు లోబడి, రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షల ద్వారానే నియమింపబడ్డామని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన మిగతా 2లో..

## వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి

- సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్
- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్.

3



## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



5

## కేంద్ర మంత్రులతో కేటీఆర్, ఎంపీ వద్దిరాజు భేటీ

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సహచర ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభలో సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి పార్లమెంట్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం గడ్కరీ, ధర్మేంద్రలతో భేటీ



అయ్యారు.తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.అలాగే, వారు మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యి మిగతా 2లో..

# మా హక్కులు కాపాడండి...

(మొదటి పేజీ తరువాయి..)

నిబంధనలకు లోబడే నియమింపబడిన మమ్మల్ని అవమానించడమే కాకుండా.. ఆ జీవోలను కూడా తప్పుపడతారా ? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వండి... మా ఉద్యోగ హక్కులను కాపాడండి... మాకు పరీక్షలు పెడతానంటే యావత్ ఉద్యోగుల లోకంతో పాటు యావత్ సమాజం ముక్కు మీద వేలు వేసుకుంటుందని వారు ఎద్దేవా చేశారు. మీ చర్య అర్థరహితం... రెవిన్యూ మినిస్టర్ గారు ఒకసారి ఆలోచించండి... మా హక్కులను కాల రాయకండి...అని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ వీఆర్వోలు రెవిన్యూ శాఖ యొక్క పరీక్షలు రెవిన్యూ టెస్ట్ 1,2,3, అకౌంట్ టెస్ట్ 8, సిపిసి, సిఆర్పిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, సర్వే శిక్షణ చేసి ఉత్తీర్ణులు అయి ఉన్నారనీ, గ్రామస్థాయి పరిపాలనపై అపారమైన పరిజ్ఞానం కలిగి ఉన్నారనీ, పూర్వ వీఆర్వోలను మాత్ర సంస్థలోకి తీసుకొని హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. పాలకులు గ్రామస్థాయి రెవెన్యూ ఉద్యోగులను అవమానిస్తున్నారు.... సర్వీస్ లో ఉన్న వారికి పరీక్షలు పెట్టడం అవమానకరం, ఆందోళనకరం, అభ్యంతర కరమనీ, ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఈ విషయంలో ప్రభుత్వం పునరాలో చించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు పూర్వ వీఆర్వోల సర్వీస్ రూల్స్ పరిగణలోకి తీసుకోవాలి, ఉద్యోగుల హక్కులను కాపాడాలి, సీసీఎల్ ఏ లోని



పూర్వ వీఆర్వోల సర్వీస్ రూల్స్ చూడండి... మాతో చర్చించండి, మా అభిప్రాయాలు తీసుకోండి, మా మెమోరాన్డాలకు విలువ ఇవ్వండి, గుడ్డెద్దు చేలో పడ్డట్టు చేయకండి.. ప్లీజ్...అంటూ మొరపెట్టుకున్నారు. కేసీఆర్ దుర్మార్గపు ఆలోచనల వలన.. వీఆర్వోలు ఉద్యోగ భద్రత కోల్పోయారు.. సర్వీస్ ప్రొటక్షన్, పే ప్రొటక్షన్ కోల్పోయారు.. పదోన్నతులు కోల్పోయాము... డి గ్రేడ్ చేయబడ్డాము..అటానమస్ బాడీస్ లోకి పంపడం వలన 010 పద్దు కింద ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకపోవడం వలన వేతన భద్రతను కోల్పోయాము... గిరిజన కార్పొరేషన్ లో పనిచేస్తున్న గిరిజన వీఆర్ఓలకు నేటికీ వేతనాలు ఇవ్వడం లేదు.. అధికారులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు.. జీసీసీ లో విధులు నిర్వహిస్తున్నఇద్దరు వీఆర్వోలు కూడా మరణించారని వారు గుర్తు చేశారు. రీడిప్లాయ్మెంట్ వలన తీవ్రమైన మనోవేదనతో వందలాదిమంది అకాల మరణం చెందారు... సర్వీస్ క్రమబద్ధీకరణ చేయలేదు...సంవత్సరాంతపు ఇంక్రిమెంట్లు, 6,12,18,24 ఇంక్రిమెం ట్లు కూడా చేయడం లేదు...ఏ తప్పు చేయకుండానే శిక్ష అనుభవిస్తూ ఉన్నామని వారు తెలిపారు. అనాదిగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ పై దాడి జరుగుతూనే ఉంది... ఈ దాడి వలన ప్రజలు తీవ్రంగా నష్టపోయారు, ఉద్యోగులు తమ సర్వీస్ రూల్స్ కోల్పోయారు.. చెట్టుకొకరిని పుట్టకొకరుని చేశారని వారన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి, ఆప్షన్ ద్వారా తీసుకున్న వారందరికీ తొలుత డిపార్ట్ మెంట్ లోకి తీసుకొని మా హక్కులను కాపాడండి అని అన్నారు. వృత్తిపరమైన చైతన్యం కల్పించండి అని వారు వేడుకున్నారు.

## కేంద్ర మంత్రులతో కేటీఆర్, ఎంపీ వద్దిరాజు భేటీ




(మొదటి పేజీ తరువాయి..)

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని,పలు ట్రిపుల్ ఐటీలు,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రల కు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారి వెంట పార్టీ ప్రముఖులు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు చెప్పిన అంశాలు,కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన చేసిన అభివృద్ధి సంక్షేమ పదకాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**



గత తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలే త్వరలో జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. చిన్న బండ్రు గ్రామంలో గురువారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ఆయన అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని కాంగ్రెస్ మాయమాటలను కెసిఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ సాగి శ్రీనివాసరాజు దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు కోకన్వీనర్ ఎండి జానీ పాషా మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ. పార్టీ పి ఎ సి ఎస్ డైరెక్టర్లు బొల్లి వెంకట్రావు. కాలవ పూర్ణయ్య .మాజీ సర్పంచ్ లు కాటిబోయిన వెంకటేశ్వర్లు.సోడే కొండయ్య. బుక్యా చందు. పార్టీ చర్ల భద్రాచలం.కన్వీనర్లు దొడ్డి తాతారావు అకోజు సునీల్.పార్టీ సీనియర్ నాయకులు తునికి కామేష్. జోగా బుజ్జి. దామెర్ల శ్రీనివాసరావు. వాగే వెంకటేశ్వరావు. జుంజూరి జయసింహా మడకం భూపతి . పార్టీ లీగల్ సెల్ అడ్వకేట్ కొత్త మల్లేష్. గంట్ల సురేష్.అల్లాడి వినయ్. మహిళా నాయకులు మోతుకురి జాన్సీ.దేగల రజిని. కాలవ రామలక్ష్మి. కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగం సంక్షేమ రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపులు పెంచాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు అన్నారు. గురువారం కొణిజర్ల మండలం సింగారయపాలెం లో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ రంగం కు ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్లు, ఫసల్ భీమా కు మూడు వేల కోట్ల రూపాయలు గంత కంటే కోత పెట్టాడం పై బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు మాట్లాడుతూ వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిద్దె రామారావు, వడ్లమూడి మధు, రామకృష్ణ మట్టా వెంకటేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, బుజ్జి.జాజివేలి, వెంకన్న, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## నడికుడిలో నిశ్చయ శిబిరం, స్పర్శ లెప్రసీపై అవగాహన కార్యక్రమం

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

మండల పరిధి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నడికుడి గ్రామంలో గురువారం నిశ్చయ శిబిరం, స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా టీబీ, కుష్టు వ్యాధి లక్షణాలు, ప్రారంభ దశలో నిర్ధారణ పరీక్ష యొక్క ప్రాముఖ్యత, పూర్తి కాలం చికిత్స గురించి ప్రజలకు



వివరించడంతోపాటు వ్యాధి బారిన పడిన వారిపట్ల వివక్షత చూపరాదని అను సందేశమును ఇస్తూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాష్ నడికుడి ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం, మెల్ సూపర్వైజర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# 'కమ్మ'గా ఎన్నుకున్నారు



వనం నాగయ్య, కెరటం న్యూస్

కమ్మ మహాజన సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సంఘం అధ్యక్షునిగా కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చావా రాము, వైస్ ప్రెసిడెంట్గా కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీగా వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారిగా తుళ్ళూరు నిర్మలాకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారి మేదరమెట్ల సుబ్బయ్య గురువారం ప్రకటించారు. ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఈ నెల 4 వ తేదీన జరగగా, గురువారం ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అన్ని పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉండటంతో అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యవర్గ సభ్యులుగా మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమట్ల స్వరూపరాణి, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వరరావు, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్మమార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ప్రతిష్ఠను మరింత ఇనుమడింప చేస్తామని, సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమాజ అభివృద్ధిలో సంఘం కీలకంగా ఉండేలా పనిచేస్తామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు.

# వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి




- సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్
- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్.

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మున్సిపల్ కమిషనర్ కు వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గత సంవత్సరం 2024 సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ఉప్పొంగి ఖమ్మం నగరంలో చాలా ప్రాంతాలలో కవి రాజు నగర్, రామన్నపేట, దానవాయిగూడెం, సారధి నగర్, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్ ,బొక్కల గడ్డ, కాలువొడ్డు, మోతీ నగర్ రంగనాయకుల గుట్ట, పంపింగ్వెల్ రోడ్డు , సుందరయ్య నగర్ ,పెద్దమ్మ తల్లి గుడి ఏరియా, ప్రకాష్ నగర్, దంసలాపురం, ఇట్టి ఏరియాలలో నీరు ఇండ్లలోకి చేరి ఇంటి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూలి ప్రహరీ గోడలు కూలిన తర్వాత ఇండ్ల లోపలికి నీరు చేరి ఇంటి లోపల ఉన్న సామాగ్రి మొత్తం మంచాలు ,సోఫాలు ఫ్రిజ్లు, కూలర్లు ,బట్టలు, బియ్యం, ద్విచక్ర వాహనాలు, సుమారు 100% ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తం వర్షపు నీరుకి వర్షపు నీరులో వచ్చిన బురద తోటి నిండిపోయి మొత్తం కూడా సామాగ్రి ఆగం అయిపోయినాయి. ఆ దెబ్బతో ప్రజలందరూ కూడా చాలా నష్టపోయారు సుమారు మూడు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది ఇండ్లు కూలిపోయినాయి. ఇండ్లు కూలిపోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అలాగే ఇట్లాంటి ఇండ్లన్నీటికి ఇంటి పన్నును రద్దు చేయాలని. ఆస్తి నష్టపోయిన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని కేవలం ప్రభుత్వం 16,500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆ 16,500 కూడా ఇంకా కొంతమందికి అందలేదని సెకండ్ లిస్టులో ఉన్న పేర్లు అందరికీ 16,500 వేయలేదని మున్సిపాలిటీ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి రెండవ లిస్టు అందలేదని రెండో లిస్టులో పేర్లను వారందరికీ వెంటనే 16,500 వేయాలని వారు కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ సమస్య ను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ నవీన్ రెడ్డి, భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్ ,పత్తిపాక నాగ సులోచన, 35వ డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు ఎల్లంపల్లి వెంకట్రావు, బజ్జూరి రమణారెడ్డి,షేక్ సైదులు, జే వెంకన్న బాబు, కూరపాటి శ్రీను, సిహెచ్ వీరభద్రం, షేక్ హిమామ్, యర్రా రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ మంత్రి పొంగులేటిని సన్మానించిన కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్..



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని ఆమోదించడం పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ ఆధ్వర్యంలో దళిత నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వెంకట్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తదితరులు మంత్రిని శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంపూర్ణ ఫలాలు అందాలంటే వర్గీకరణ ద్వారానే సాధ్యమవుతుందని గుర్తించి ఆమోదించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలను ఆదివాసి నిరుద్యోగులు అందుపుచ్చుకోవాలి

- ఏఎస్పి డివిజన్ అధ్యక్షులు మల్లు దొర




దుమ్ముగూడెం కెరటం న్యూస్

ఐటిడిఏ ద్వారా ఉద్యోగ ఫలాలను నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని ఏ ఎస్ పి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోంది మలదొర అన్నారు. గురువారంఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదోవ తరగతి పూర్తిచేసుకుని ఖాళీగా ఉంటున్న ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు చదవకాశం వచ్చిందని ఇప్పటికైనా కోయ ఆదివాసి నిరుద్యోగులు నిద్రమత్తు వీడి ఐటీడీఏ ద్వారా వచ్చే ఉద్యోగ పలాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ విషయంలో ఆదివాసీలు నిర్లక్ష్యం చేస్తే దొడ్డి దారిన ఎస్టీ ఎస్టీలుగా చలామణి అయ్యే వారు రిజర్వేషన్ పరంగా వచ్చిన పరాలను దోచుకునే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన ఎస్టీలకు ఈ ఉద్యోగ నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరం బుర్రయ్య పూనెం సురేష్ రామచంద్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ బరిలో మర్రి ప్రకాష్



**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్**

తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ లో మాల న్యాయవాదుల ప్రాతినిధ్యం ఉండాలని, అక్కడ బలమైన గొంతుక వినిపించాలని ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల ఆనంద్ అన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బార్ కౌన్సిల్ అభ్యర్థి, ఐఎంఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ తో కలిసి గురువారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పేరుతో కులాలను వేరు చేస్తూ రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని, వర్గీకరణ తో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. న్యాయవాదుల్లోనూ అది ప్రస్ఫుటంగా కనిపిస్తుంది అన్నారు. అన్ని అంశాలపై పోరాడాలంటే మాలలకు పదవులతోనే సాధ్యమవుతుందన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐఎం ఎల్ ఏ అభ్యర్థి మర్రి ప్రకాష్ ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల ఆనంద్ ప్రచార కార్యదర్శి పిడతల రాం మూర్తి ఈసీ సభ్యులు కంచర్ల విజయ్ కుమార్ సత్తుపల్లి బార్ సభ్యులు కనిపెడ సుదర్శన్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు గడదేశీ కాంతయ్య గడిపల్లి మహేష్ శోభారాణి పత్తిపాటి ఇందిరా ప్రియదర్శిని నల్గొండ బార్ అసోసియేషన్ సభ్యులు రాచకొండ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐక్యంగా ఉండాలి..

- **పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్. టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ డా: వాకదాని పుల్లారావు, . .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారెంటీల అమలుకై చలో హైదరాబాద్!!

**సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం తెలంగాణ ప్రజలు అడగని హామీలను 2023 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 20వ తారీకు నాడు చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలనీ ఈరోజు ఖమ్మం నగరం లెనిన్ నగర్ లోని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కార్యాలయం లో చలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు ఇతర నాయకులు పదే పదే ప్రజలకు చెప్పడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన కూడా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు గుర్తుకు రావటం లేదా అని అయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయింది అని అయన అన్నారు. ఇకనైనా మీ సీట్లను కాపాడుకోవడం మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపై పెట్టాలని వారు హెచ్చరించారు. లేని పరిస్థితుల్లో గత కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. అందువలన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందితో ఈనెల 20వ తారీఖున హైదరాబాదులో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తా ఉన్నది. దీనికి ముందుగా హామీలు నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతా ఉన్నాయి అందులో భాగంగా ఈరోజు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర సహాయ కార్యదర్శి షేక్ సుబహాన్ నగర నాయకులు గౌని మోహన్ రావు,మురళి,మాధవరావు, పరకాల లక్ష్మీ,సంగమ్మ,అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రముఖులతో కేటీఆర్ ఢిల్లీలో ప్రెస్ మీట్

- పాల్గొన్న పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం మధ్యాహ్నం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,పార్టీ ప్రముఖులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,బాల్క సుమన్,వాసుదేవ రెడ్డి,గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు ఉన్నారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సూర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

